

దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ప్రొఫెసర్లు 02, అసోసియేట్ ప్రొఫెసర్లు 17, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 30 చొప్పున పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ దీన్‌దయాల్ బంగ్ ప్రకటనలో పేర్కొన్నారు. 27న ఉదయం 9గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు.





డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బస్సు చార్జీల పెంపును విరమించుకోవాలి

వికారాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ, దసరా పండగ నేపథ్యంలో పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే విరమించుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు దోమ శ్రీకాంత్, వెంకటేశం, ప్రబాకర్ గౌడ్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.





కలెక్టరేట్ ఆవరణలో మొక్క నాటుతున్న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కమిషనర్లు, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి

పకడ్బందీగా ఆర్టీఐ అమలు

రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

- పెండింగ్ దరఖాస్తులు లేకుండా చేయాలన్నదే లక్ష్యం
- దరఖాస్తుల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం భేష్

వికారాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలయ్యేలా ప్రతి ప్రజా సమాచార అధికారి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశించారు. అలాగే దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమాచార హక్కు చట్టం-2005పై పీఐవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్యరెడ్డి, మొహసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్,

మిగతా 8వ పేజీలో...





పూల సింగిడికి వేళాయె

నేడు ఎంగిలిపూల బతుకమ్మ

- రంగురంగుల పూలతో సిద్ధమైన ఆడపడుచులు
- తొమ్మిది రోజుల పాటు సాగనున్న వేడుకలు

ఒక్కో రోజు ఒక్కో రూపం

తొలి రోజు ఎంగిలిపూలు
రెండో రోజు అటుకుల
మూడో రోజు ముద్దపప్పు
నాలుగో రోజు నానే బియ్యం
ఐదో రోజు అట్ల
ఆరో రోజు అలిగిన
ఏడో రోజు వేపకాయల
ఎనిమిదో రోజు వెన్నముద్దల
తొమ్మిదో రోజు సద్దులు



వికారాబాద్‌లో బతుకమ్మలతో చిన్నారులు

పూల సింగిడికి వేళైంది. నేటి నుంచి ప్రారంభం కానున్న బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పూల పండగతో తెలుగు లోగిళ్లు కళకళలాడనున్నాయి. బతుకమ్మను అందంగా తీర్చిదిద్దేందుకు ఆడపడుచులు ఇప్పటికే రంగురంగుల పూలను సమకూర్చుకున్నారు. తొమ్మిది రోజులు సాగనున్న ఈ పూల జాతర ఎంగిలిపూలతో ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగియనుంది. ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొర్లే సమయంలో ఈ పండగ జరుపుకోవడం ఆనవాయితి. నేడు (ఆదివారం, అమావాస్య) ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఊరూవాడా సిద్ధమైంది.

-వికారాబాద్, సెప్టెంబరు 20. (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)







కద్దాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ప్రత్యేక నైవేద్యాలతో..

ఈ పూల జాతర జరిగే ఈ తొమ్మిది రోజుల్లో ఆడపడుచులు అత్తవారి ఇంటి నుంచి పుట్టింటికి చేరుకుని బతుకమ్మ ఆడటం ఆనవాయితీ. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి బతుకమ్మలను ఓ కూడలిలో ఉంచి మానవహారంగా ఏర్పడి పాటలు పాడతారు. తర్వాత దగ్గరలో ఉన్న పుష్కరిణి, చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు ఓ ప్రత్యేకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీ యువకులు పాల్గొంటారు. చివరి రోజును సద్దుల బతుకమ్మకు మాత్రం నైవేద్యాన్ని మహిళలు మాత్రమే తయారు చేస్తారు.



నాగారంలోని ఓ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు



పత్తాలేని సన్నాల బోనస్

- ఆందోళనలో అన్నదాతలు
- జిల్లాలో 3,253 మెట్రిక్ టన్నుల సన్నాల సేకరణ
- రావాల్సిన బోనస్ రూ.1,62,65,400

మేడ్చల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): యాసంగి ధాన్యం కొనుగోళ్లు ముగిసి నాలుగు నెలలైంది. మరో నెల రోజుల్లో వానాకాలం పంట(ధాన్యం) కొనుగోళ్లు సైతం ప్రారంభం కానున్నవి. అయినా నేటికీ సన్న ధాన్యానికి ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ జాడే లేదు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ జిల్లాలో ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులను జమ చేయలేదు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 865 మంది రైతుల నుంచి 3,253.080 మెట్రిక్ టన్నుల క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. ఈ మేరకు రూ.1,62,65,400 బోనస్ చెల్లించాల్సి ఉంది. కాగా, క్వింటాల్ ధాన్యానికి మద్దతు ధర రూ.2,320 ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. బోనస్ డబ్బులు అందక రైతులు కొనుగోళ్ల కేంద్రాల వద్దకు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సన్నరకం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన బోనస్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా జిల్లాలో బోనస్ డబ్బుల వివరాలను ప్రభుత్వానికి అందజేశామని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావాల్సి ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

అమ్మవారి ఆశీస్సులతో మంచి జరగాలి



వికారాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆడ బిడ్డలందరికీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. పూలను దేవతగా కొలుస్తూ ఆడిపాడే సంబురాలు తెలంగాణ ప్రాంతానికే సొంతమన్నారు. ఆడ బిడ్డలు అందరూ కలిసిమెలిసి బతుకమ్మను ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపి అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి కలుగాలని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.

జీవితాల్లో వెలుగులు నింపాలి



మేడ్చల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను కష్టాల నుంచి రక్షించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రకృతి మాత బతుకమ్మను వేడుకున్నారు.

లక్ష పొదుపు సంఘాల ఏర్పాటే లక్ష్యం

- గ్రామాల్లో అవగాహన కల్పించాలి
- ఎన్ఆర్ఈజీఎస్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

తాండూరు రూరల్, సెప్టెంబరు 20, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో లక్ష స్నేహ పొదుపు సంఘాలు ఏర్పాటు చేసేందుకు డీఆర్‌డీఏ సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలని జిల్లా ఎన్ఆర్ఈజీఎస్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ ఆదేశించారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో బషీరాబాద్, యాలాల, తాండూరు, పెద్దేముల్, దౌల్తాబాద్, కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాలకు చెందిన ఐకేపీ ఏపీఎంలు, సీసీలు, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్‌లు, మహిళా పొదుపు సంఘాల సమాఖ్య అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నుంచి 19 సంవత్సరాల లోపు కిషోర బాలికలను కూడా పొదుపు సంఘాల్లో సభ్యులుగా చేర్పించాలని కోరారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు, బాల్య వివాహాలు వంటివాటిపై సంఘాల సభ్యులను చైతన్యపర్చాలన్నారు. త్వరలోనే స్నేహ యాప్ రాబోతుందని, దాని ద్వారా అవగాహన కల్పించేలా క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు. యాలాలకు 2 గొర్రెల యూనిట్లు, బషీరాబాద్‌కు 3 యూనిట్లు, పెద్దేముల్ 3 యూనిట్లు, తాండూరుకు 3 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. అలాగే యాలాలకు కోడి పిల్లల యూనిట్ మంజూరైందన్నారు. సమావేశంలో తాండూరు ఏపీఎం బాలయ్య, ఏపీడీ నర్సింహులు, ఏపీడీ నర్సింహులు, డీపీఎం కొమరయ్య, జిల్లా మైక్రో ప్రతినిధి జానకి, శ్రీనిధి ఆర్ఎం ఉదయకుమారి, ఏపీఎంలు బాలయ్య, ఎనివాస్, పద్మారావు, గోపాల్, వెంకన్న, బందెయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

పరిగి,సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా లేకుండా చూడాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం పరిగిలోని తన నివాసంలో విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గృహజ్యోతి, రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఒక్క పరిగి నియోజకవర్గానికే రూ.60 కోట్ల నిధులతో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్ ఆధునీకీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. రూ.10 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. లో ఓల్టేజీ సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి, ఎస్ఈ రవీంద్ర, ఏడీఈ నాయుడు పాల్గొన్నారు.



శరన్నవరాత్రులకు ఆలయాల ముస్తాబు

- రేపటి నుంచి ఉత్సవాలు షురూ
- 13 రోజుల పాటు వేడుకలు
- రోజుకో అవతారంలో అమ్మవారి దర్శనం

7

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
మల్లిఖార్జున 70 ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట


కోదండరెడ్డిని కలిసిన సొసైటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి తదితరులు

కందుకూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.వెంకట్‌రాంరెడ్డి శనివారం పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు హైదరాబాద్‌లో కోదండరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలకులు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభించారని, వాటిని ప్రజలకు వివరిస్తూనే, అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సొసైటీ పాలకవర్గాల కాలపరిమితి ముగిసినందున ప్రభుత్వం జీవో తెచ్చి కొత్త చైర్‌పర్సన్లకు బాధ్యతలు అప్పగించడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహేశ్‌గౌడ్, మహేశ్వరం ఏఎంసీ డైరక్టర్లు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, కె.ప్రశాంత్‌కుమార్, మాజీ సర్పంచ్ ఇ.రాంచంద్రారెడ్డి, నాయకులు అమరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, డి.రాములు పాల్గొన్నారు.

ఏడుగురు జీపీవోల కేటాయింపు

తాండూరు రూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలానికి ప్రభుత్వం జీపీవోలను కేటాయించిందని తహసీల్దార్ శనివారం తెలిపారు. 22 క్లస్టర్లకు ఏడుగురు విధుల్లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో వ్యర్త తేజస్‌నాయక్, రాంచంద్రయ్య, కిష్టప్ప, నర్మద, నీరటి వెంకటయ్య, చిన్న నర్సింహులులను మండలానికి కేటాయించారని జరిగిందని తెలిపారు. కాగా మరో 15మంది మండలానికి రావాల్సి ఉందని చెప్పారు.

పెన్షన్‌దారులకు న్యాయం చేయాలి


నాగారం మహాధర్నాలో మాట్లాడుతున్న రావుగళ్ల బాబు

మహేశ్వరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు పెన్షన్‌మొత్తాన్ని పెంచే వరకు, కొత్త వారికి మంజూరు చేసే వరకు పోరాడుదామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు అన్నారు. శనివారం నాగారం పంచాయతీ ఆఫీసు వద్ద పెన్షన్‌దారులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. వికలాంగులకు 6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6వేల పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణలోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బక్కని రవి, ఎర్ర గణేశ్, కృష్ణ, శ్రీకాంత్, రాములు, శంకరయ్య, నర్సింహ, కమలమ్మ, సుమతి, సరోజ, సభద్ర పాల్గొన్నారు.

సొసైటీ గోదాం.. మిల్లర్‌కు కేటాయింపు!


పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాం

తాండూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రైతులకు సేవలందించాల్సిన యాలాల ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం నిర్వాహకులు రైస్ మిల్లర్ సేవలో తరిస్తున్నారు. రైతుల ధాన్యం నిల్వ కోసం రూ.2కోట్లతో దౌలాపూర్ వద్ద నిర్మించిన గోదాంను రైస్ మిల్లర్ ధాన్యం నిల్వ కోసం ఉచితంగా కేటాయించారు. గోదాం కేటాయింపునకు సొసైటీ తీర్మానం కూడా లేదు. ధాన్యం నిల్వ చేసుకుంటున్న మిల్లర్ సొసైటీకి రుసుమేమీ చెల్లించడం లేదు.

A DEADLY CONSPIRACY IS A PULSE-POUNDING THRILLER




ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.35pm
ఏ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 4.15pm
ఎస్.వి.సి 70 - వరంగల్ 5.30 pm
జీవన్‌రెడ్డి - ఆర్మూర్ 2.00 pm
ఎస్.ఆర్ సినిమాస్ - రాయచూర్ 2.30 pm

A STRONG MESSAGE FOR YOUNGSTERS AND PARENTS



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,6.45

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15 am
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మీ కళా 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 6.30,9.30pm
మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,9.30,6.15,9.45



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.30,2.30,6.00,9.15
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15,2.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45



లక్ష్మికళ సినిప్లెక్స్ - మూసాపేట్ 8.15am
ONE DOUBLE ENTERTAINMENTS 9581962726



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GEETHA FILM DISTRIBUTORS



వెంకటసాయి 70ఎంఎం - కీసర
11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am తమిళ్: 9.00am
ఏ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.15am
ఏఆర్‌టి సినిమాస్ - వనస్థలిపురం 4.15pm
లక్ష్మికళ సినిప్లెక్స్ - మూసాపేట్ 10.50am
LAXMINARAYANA MOVIES



ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందిస్తున్న ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు

ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు అండగా ఉంటా

» మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

కేశంపేట/కొందుర్గు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రీజనల్ రింగ్ రోడ్డు నిర్వాసితులకు అండగా ఉంటానని, రైతులు అధైర్య పడొద్దని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ భరోసా ఇచ్చారు. తొమ్మిదిరేకుల చెందిన నిర్వాసిత రైతులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఎంపీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి డీకే అరుణను కలిశారు. ట్రిపుల్‌ఆర్‌కు తాము వ్యతిరేకం కాదని, చిన్న, సన్న కారు రైతులకు అన్యాయం జరుగకుండా చూడాలని కోరారు. పాత అలైన్మెంట్ ప్రకారమే ప్రభుత్వ భూముల్లో నుంచి రోడ్డు రోడ్డేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎంపీ బాధితుల పక్షాన పోరాటం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసింహయాదవ్, రైతులు గుత్తి రంగయ్య, భీమయ్య, నరసింహారెడ్డి, వెంకట్రెడ్డి, జంగయ్య, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మయ్య, నరేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు. ఉమ్మడి కొందుర్గు మండల ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి మండలంలో తుమ్మలపల్లి, తూంపల్లి, వనంపల్లి, ఆగిర్యాల, చెరుకుపల్లి, గంగన్నగూడ, తంగళ్లపల్లి గ్రామాల్లో రైతుల భూములు ట్రిపుల్‌ఆర్‌కు సేకరించాలని నిర్ణయించారని వాపోయారు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పించాలని ఎంపీని కోరారు. కార్యక్రమంలో కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు నర్సింహ, శ్రీనివాస్, యుగేందర్, తిరుపతి, మాజీ సర్పంచి బాల్‌రాజ్, బల్వంతరెడ్డి, మల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, రవికుమార్, బోయ అశోక్ పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పాలన

» కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలకనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో శనివారం ఆయన పర్యటించారు. రూ.72లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మున్సిపాలిటీలు, గ్రామాలు, తండాల్లో ప్రగతి కాంతులు నిండి ప్రజలకు మౌలిక వసతులు చేకూరుతున్నాయన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో 20ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, 50ఎకరాల్లో స్కిల్ సెంటర్, 5ఎకరాల్లో 220కేవీ సబ్‌స్టేషన్ నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు కసిరెడ్డి వివరించారు. నాయకులు భట్టు కిషన్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, ఆనంద్‌కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, సూదిని కొండల్‌రెడ్డి, యాట నర్సింహ, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పర్వతరెడ్డి, కిశోర్‌రెడ్డి, మోతీలాల్ నాయక్ పాల్గొన్నారు.



రతన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆచారి

బాలాజీసింగ్‌కు ఆచారి పరామర్శ

ఆమనగల్లు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి):పీసీసీ అధికార ప్రతినిధి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ తండ్రి రతన్‌సింగ్ ఠాకూర్ మృతిపట్ల బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి సంతాపం తెలిపారు. కల్వకుర్తిలోని ఆయన నివాసంలో బాలాజీసింగ్‌ను పరామర్శించారు. రతన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడిగా రతన్‌సింగ్ సేవలను కొనియాడారు. పరామర్శించిన వారిలో నాయకులు కండె హరిప్రసాద్, గోరటి నర్సింహ, శ్రీకాంత్‌సింగ్, విక్రమ్‌రెడ్డి, ఎర్రవోలు శ్రీను, లక్ష్మణ్, రవిరాథోడ్, దుర్గాప్రసాద్ ఉన్నారు. అలాగే బాలాజీసింగ్‌ను మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు.

రైతులు విత్తనోత్పత్తి చేసుకోవాలి



కోట్‌పల్లి సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రైతులు తమ పొలాల్లోనే విత్తన ఉత్పత్తి చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త సునీత అన్నారు. శనివారం ఎన్నారం, రాంపూర్ గ్రామాల్లో కంది, వరి పంటలను సందర్శించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏవో కరుణాకర్‌రెడ్డి, ఏఈవో నర్మద, రైతులు ఉన్నారు.



● **ఇళ్లకు పోదాం...**

స్కూళ్లకు దసరా సెలవులు రావడంతో విద్యార్థులు ఇళ్లబాట పట్టారు. శనివారం చేవెళ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ఊళ్లకు బయల్దేరారు.

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి

పొలాలు కోల్పోయే రైతులకు కొంగర కలాన్‌లో భూమివ్వాలి

తలకొండపల్లి, సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌ను మార్చి రైతులకు అన్యాయం జరుగకుండా చూడాలని మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్‌చైర్మన్, మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ప్రభుత్వాన్ని కోరారు. మొదట ప్రతిపాదించిన విధంగానే ట్రిపుల్ ఆర్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఒక వేళ భూములు తీసుకుంటే నిర్వాసిత రైతులకు మహేశ్వరం, కొంగర కలాన్‌లలో ఉన్న ప్రభుత్వ భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జంగారెడ్డిపల్లిలో శనివారం వెంకటేశ్ పర్యటించారు. ట్రిపుల్‌ఆర్‌కు సేకరించాలనుకుంటున్న భూములను పరిశీలించి రైతులతో సమావేశమయ్యారు. రైతులు ఆందోళన చెందొద్దని, అలైన్మెంట్ మార్చే వరకు తాము అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. రోడ్డుకు భూములు లాక్కోవడం అన్యాయమని, ఒక వేళ తీసుకుంటే మార్కెట్ రేటుకు పదింతల అధిక పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల పొట్టకొట్టి ట్రిపుల్‌ఆర్ ఎవరి ప్రయోజనం కోసం వేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు అన్యాయం చేస్తే ఎంతటి పోరాటాలకైనా సిద్ధమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లలితజ్యోతయ్య, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.



ట్రిపుల్‌ఆర్ ప్రతిపాదిత భూములను పరిశీలిస్తున్న ఉప్పల వెంకటేశ్

శరన్నవరాత్రులకు ఆలయాల ముస్తాబు

రేపటి నుంచి దసరా ఉత్సవాలు

13 రోజుల పాటు వేడుకలు

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు

రోజుకొక అవతారంలో దుర్గామాత దర్శనం

దేవీ శరన్నవరాత్రోత్సవాలకు అమ్మవారి ఆలయాలు ముస్తాబుతున్నాయి. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శివభక్త మార్కండేయ స్వామి ఆలయం, కడ్తాల మండలంలోని మైసిగండి మైసమ్మ దేవత, శివరామాలయాలతో పాటు శ్రీఅన్నపూర్ణేశ్వరీ మహాలక్ష్మి జ్ఞాన సరస్వతీదేవి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. నవరాత్రుల వేడుకల నిర్వహణకు భక్తుల సౌకర్యార్థం ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 22 నుంచి 13 రోజుల పాటు శరన్నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.

- ఆమనగల్లు/కడ్తాల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి)



శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన మైసిగండి శివ రామాలయం

మైసిగండి వద్ద భారీ ఏర్పాట్లు

ప్రముఖ పుణ్యక్షేత్రం కడ్తాల మండలంలోని మైసిగండి మైసమ్మ, శివరామాలయ దేవాలయాలు, శ్రీఅన్నపూర్ణేశ్వరీ మహాలక్ష్మి జ్ఞానసరస్వతీదేవి ఆలయాలు శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబయ్యాయి. ఇక్కడ ఏటా అశ్వయుజ శుద్ధపాడ్యమి మొదలు శుద్ధ దశమి వరకు దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం వేడుకలను తిలకించేందుకు భక్తులు తరలివస్తారు. మైసిగండి శివాలయం వద్ద 11 రోజులు నిర్వహించే ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం పందిళ్లు వేసి, తాగునీటి వసతి కల్పిస్తున్నారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరిస్తున్నారు. మండప దర్శనానికి క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. కల్వకుర్తి, ఆమనగల్లు, హైదరాబాద్‌ల నుంచి మైసిగండికి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిరోలీపంతూ, ఈవో స్నేహలత కోరారు.



మార్కండేయ ఆలయంలో నిత్య పూజలు



ఆమనగల్లు పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శివభక్త మార్కండేయ స్వామి ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబైంది. ఇక్కడ ఏటా దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఆలయ కమిటీ, పద్మశాలీ యువజన, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించనున్నారు. 11 రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగిళి బాలకృష్ణ తెలిపారు. ఈ నెల 22 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. 4న దుర్గాదేవి శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం కోరారు.



శ్రీ మార్కండేయ స్వామి ఆలయం

కన్యకా పరమేశ్వరి ఆలయంలో..





దసరాను పురస్కరించుకొని ఏటా ఆమనగల్లులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. అక్టోబరు 4వ తేదీ వరకు కొనసాగే ఉత్సవాల కోసం ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. 13 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నిత్యం యజ్ఞం, హోమం, అభిషేకాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ, కోశాధికారి బికుమాండ్ల శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రుల్లో మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ క్లబ్, వాసవి వనితాక్లబ్, వాసవీ సీనియర్ సిటిజన్ క్లబ్‌లు, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

న్యాయం పక్షాన నిలవండి

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి):పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా న్యాయం పక్షాన నిలిచి, బాధితులకు భరోసానిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. షాద్‌నగర్ పోక్సో కోర్టు పీపీగా నియమితులైన న్యాయవాది సబియాసుల్తానా, 16వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టుకు అదనపు పీపీగా నియమితులైన చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దర్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సన్మానించి అభినందించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాధితులకు న్యాయం చేకూర్చేలా పని చేయాలని కోరారు. న్యాయం, చట్టాలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి

నందిగామ: ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, తెలివైన నాయకులను ఎన్నుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగాపూర్‌లోని హిప్పోక్యాంపస్ పాఠశాలలో నిర్వహించిన నేషనల్ యూత్ పార్లమెంట్ స్కీమ్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. విద్యార్థులు మాక్ పార్లమెంట్ నిర్వహించారు.



పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న మెతుకు ఆనంద్

కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ మోసం

» బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్

వికారాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చెప్పిన యూత్ డిక్లరేషన్ పెద్ద మోసమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఆరోపించారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువజన విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రెండు లక్షల ఉద్యోగాల హామీ ఎక్కడ పోయిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిర్వహించిన పరీక్షల్లోనూ అవకతవకలతో యువతను మోసం చేశారని మండిపడ్డారు. రాజీవ్ యువ వికాసం పథకం కూడా మోసమేనని, రేవంత్ చెప్పిన కల్లబొల్లి హామీలు అమలు కాని కలలు గానే మిగిలి పోయాయని తెలిపారు. ఇలాంటి మోసపూరిత చర్యలకు యువత మరోసారి మోసపోరని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. కార్యక్రమంలో వికారాబాద్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పడిగళ్ల అశోక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు గయాజ్, యువజన విభాగం అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, ఎస్సీ విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాడైన రోడ్లకు మరమ్మతులు



శామీర్‌పేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తూంకుంటలో ఇటీవలి భారీ వర్షాలకు పాడైన రోడ్ల ను శనివారం తూంకుంట మున్సిపల్, ఆర్ అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. దేవరయంజాల్ వద్ద ఆర్ అండ్‌బీ రోడ్డు కు పడ్డ గండిని పూడ్చివేయించేందుకు మున్సిపల్ కమిషనర్ జ్యోతి, ఆర్‌అండ్‌బీ డీఈఈ శంకర్, ఏఈలు పరిశీలించారు. అలాగే పట్టణంలో పలు చోట్ల పాడైన రోడ్లను మరమ్మతులు చేయించేందుకు నిర్ణయించారు.

ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలి

లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వెంటనే వెంటనే మొదలుపెట్టాలని కమిషనర్ జ్యోతి తెలిపారు. ఆమె ఇందిరమ్మ కమిటీ సభ్యుల, లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇళ్లు మంజూరైన వారికి పట్టాలను ఇస్తామని చెప్పారు. నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని భరోసా ఇచ్చారు.

మద్యం మత్తులో తల్లిని చంపిన కొడుకు



నర్సమ్మ(ఫైల్)

చేవెళ్ల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో కన్న తల్లిని కొడవలితో నరికి చంపిన ఘటన చేవెళ్ల మండలం రేగడిఘనపూర్‌లో శనివారం చేటుచేసుకుంది. మృతురాలి కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రేగడిఘనపూర్‌నకు చెందిన గొంగుపల్లి నర్సమ్మ(70)కు నలుగురు కుమారులు. మూడో కుమారుడు జంగయ్య చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా కొంతకాలం పనిచేసి ఇటీవల మానేశాడు. జులాయిగా తిరుగుతూ తాగుడుకు బానిసయ్యాడు. అతడి భార్య, పిల్లలు కొద్ది చిట్టంపల్లిలోని పుట్టింటికి వెళ్లిపోయారు. జంగయ్య తల్లి నర్సమ్మతో ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం జంగయ్య మద్యం తాగి ఇంట్లో నిద్రిస్తున్న నర్సమ్మ తలపై కొడవలితో కొట్టగా ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహంపై దుప్పటి కప్పి.. బయట కొచ్చి తన తల్లి పలకడం లేదని చుట్టుపక్కల వారికి చెప్పాడు. నర్సమ్మను కొడవలితో కొట్టగా చనిపోయినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు చేరుకొని జంగయ్యను అదుపులోకి తీసుకున్నారు. నర్సమ్మ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

PROPERTY FOR SALE

★ 311 sq.yds, East Facing, 40x70ft., Motibagh, Vikarabad. 7075607294 for details. AJH-23478

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

★ చిన్నగూడెం గోపమ్మ భర్త గోపాల్ కొండకల్ గ్రామం శంకర్ పల్లి మండలంకి చెందిన వ్యక్తి యొక్క ప్లాట్ డాక్యుమెంట్ శంకర్ పల్లి మండలం దొంతన్ పల్లి గ్రామం లోగల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ నంబర్ 3194/2021, 5095/2019 పోయినవి. దొరికినచో సంప్రదించండి. 9959778443 AJH-250297

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఎల్‌కేజీ విద్యార్థిని చితకబాదిన టీచర్

- బాలుడి వీపుపై గాయాలు
- ప్రశ్నించిన తండ్రిని కులం పేరుతో దూషించిన ప్రిన్సిపాల్
- చౌదరిగూడలోని 'అభ్యాస్' పాఠశాలలో ఘటన

చౌదరిగూడ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఓ ఎల్‌కేజీ విద్యార్థిని ఉపాధ్యాయుడు చితకబాదాడు. దీంతో వీపుపై గాయాలయ్యాయి. ఇదేమని ప్రశ్నించిన తండ్రిని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కులం పేరుతో దూషించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో అభ్యాస్ విద్యాపీఠం పాఠశాలలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే... రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ పాఠశాలలో ఎల్‌కేజీ విద్యార్థి ఆర్యన్(4)పై గత శుక్రవారం ఓ టీచర్ వీపుపై బలంగా కొట్టడంతో వాతలొచ్చి గాయాలయ్యాయి. గమనించిన బాలుడి తండ్రి లక్ష్మీనారాయణ శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్‌ను ప్రశ్నించారు. 'మీరు గడ్డం చేసేటప్పుడు (లక్ష్మీనారాయణ నాయీ బ్రాహ్మణుడు) గొంతు కాడ తెగదా?' అంటూ ప్రిన్సిపాల్ కులం పేరుతో దూషించాడు. తన కొడుకును కొట్టిన టీచర్‌పై, తనను కులం పేరుతో కించపర్చిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని బాలుడి తండ్రి డిమాండ్ చేశారు. తన కుమారుడిని తీవ్రంగా కొట్టిన దాష్టీకాన్ని ప్రశ్నించేందుకు వెళ్తే ప్రిన్సిపాల్ తన కులవృత్తిని కించపరిచేలా మాట్లాడడం ఏమిటని వాపోయాడు. కాగా, 3 నెలల క్రితం ఇదే పాఠశాలలో గాలిగూడకు చెందిన ఓ చిన్నారి చెవికమ్మ పోయి చెవికి గాయమైంది. ఈ విషయమై తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను ప్రశ్నిస్తే.. వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి భయభ్రాంతులకు గురి చేశారు.



కుమారుడి వీపుపై గాయాలను చూపుతున్న లక్ష్మీనారాయణ



బాలుడు ఆర్యన్ వీపుపై గాయాలు

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ) Syndicate

ARM శాఖ: MCH No. 10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం.85, సర్వే నం.628, రైల్ నిలయం పక్కన, సికింద్రాబాద్- 500026
040-27725283, 285, cb2752@canarabank.com

Ref: HYD/ARM/DOBBY/2025-26/10/MAV తేది: 17.09.2025

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

1) ఎం. విద్యా భర్త ఎం. మహేష్ 2) ఎం. మహేష్, తండ్రి ఎం.రాజారావు మరియు 3) మెస్సర్స్ దాబీ మార్ట్, యజమాని: ఎం విద్యా వారి నుండి కెనరా బ్యాంక్, వనస్థలిపురం శాఖకు చెల్లించవలసిన బకాయిలు రూ.53,15,923.65/- (రూపాయలు యాభై మూడు లక్షల పదిహేను వేల తొమ్మిది వందల ఇరవై మూడు మరియు అరవై ఐదు పైసలు మాత్రమే) (31.08.2025 నాటికి కాంట్రాక్టు బకాయిలు)తో పాటు 01.09.2025 నుండి తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, వనస్థలిపురం శాఖ, అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకొనబడినట్టి, ఫాలోఅప్ చేయడానికి ప్రస్తుతం ARM శాఖ, హైదరాబాద్‌కు బదిలీచేయబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది", "ఏది అక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన 24.10.2025న విక్రయించబడునని సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

లాట్ నం.1 కొరకు రిజర్వు ధర రూ.50,50,000/- మరియు బయానా రూ.5,05,000/- గా ఉంటాయి

ఇ-వేలం తేది మరియు సమయం: 24.10.2025 ఉ.11:30 గం. నుండి మ.12:30 గం. వరకు
(అమ్మకం ముగిసే వరకు ఒక్కోదానికి 10 నిమిషాల అపరిమిత విస్తరణతో)

బయానాను 22.10.2025న సా.5:00 గం. లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను

లాట్ నం.	స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:-
1	తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి మునిసిపాలిటీ, బాలాపూర్ మండలం, బడంగ్‌పేట్ గ్రామం, శ్రీ నిలయ టౌన్‌షిప్ వద్దగల సర్వే నం.88లోని 125.41 చ.మీటర్లకు సమానమైన 150 చ.గజాల విస్తీర్ణ ప్లాట్ నం.62 దక్షిణం భాగం మరియు 63 ఉత్తరం భాగంలో ఆర్సీసి రూఫ్‌తో 715 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన ఇ.నం.29-63 (పాత ఇ.నం.29-62&63) కలిగిన ఇల్లు యావత్తు (డాక్యుమెంట్ నంబర్ 12561/2018, ఎస్ఆర్ఓ. ఎల్బీనగర్ వద్ద నమోదైనది): సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నంబర్లు 54 మరియు 55, **పశ్చిమం:** 60 అ. వెడల్పు రోడ్డు (హైటెన్షన్ లైన్), **ఉత్తరం:** ప్లాట్ నం.62 ఉత్తర భాగం, **దక్షిణం:** ప్లాట్ నం.63 దక్షిణం భాగం.
	రిజర్వు ధర: రూ. 50,50,000/-, బయానా: రూ. 5,05,000/-, బిడ్ గుణాంకాలు: రూ.50,000/-

అధీకృత అధికారి ముందస్తు అనుమతితో 18.10.2025న లేదా ఆలోగా ఉ.11.00 గం. మరియు సా.4.00 గం. మధ్య ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

* బ్యాంకుకు తెలిసిన మేరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే, కాబోరు బిడ్డర్లు తమ బిడ్ దాఖలు చేసే ముందు వేలముకు ఉంచబడిన ఆస్తుల తాకట్టు రుణభారాలు, టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేసేక్లెయిములు/ హక్కులు/ బకాయిలకు సంబంధించి తమ స్వంత స్వతంత్ర విచారణలు చేసుకోవలెను.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరాబ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటుచేయబడిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా అధీకృత అధికారి, ARM శాఖ, కెనరా బ్యాంక్, ఫోన్ నం.040-27725283/ 260/ 259 వారిని ఏదైనా పనిరోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి. వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని BAANKNET వ్యాలెట్‌లో 22.10.2025న లేదా ఆలోగా సా.5.00 గం.కు డిపాజిట్ చేయవలెను. కాబోరు బిడ్డర్లు వ్యాలిడ్ డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ మరియు ఇ-మెయిల్ అడ్రస్ కలిగి ఉండవలెను. డిజిటల్ సిగ్నేచర్‌కు సంబంధించిన వివరాల కోసం సంప్రదించండి సర్వీస్ ప్రొవైడర్: M/s PSB Alliance Pvt Ltd (Baanknet), వెబ్‌సైట్: https://baanknet.com/, సంప్రదించు నంబర్: 8160205051 మరియు ఇమెయిల్: support.baanknet@psballiance.com

తేది: 17.09.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


వికారాబాద్: వేదిక్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు


కీసర: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో..


తాండూరు రూరల్: కొత్లాపూర్ పాఠశాలలో..


పరిగి: వాగులో బతుకమ్మల నిమజ్జనం

వైభవంగా ముందస్తు బతుకమ్మ సంబురాలు

వికారాబాద్, మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటాపాటలతో సందడి చేశారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం సమీప చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


శామీర్‌పేట: తూంకుంటలోని జెడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో బతుకమ్మ సంబరాలు


కీసర రూరల్: సెరినిటీ స్కూల్ ఆవరణలో..


ధారూరు: భారతీ విద్యామందిర్‌లో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు


తాండూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు


బొంరాస్‌పేట్: చౌదర్‌పల్లిలో బతుకమ్మ సంబురాలు


కొడంగల్: బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు


కులకచర్ల: గండి చెరువు తండాలో బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు


మొమిన్‌పేట్: టేకులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు


మర్పల్లిలో..


మల్కాజిగిరిలో..


పెద్దేముల్: ఆత్కూర్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


తాండూరు: కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు


ఘట్‌కేసర్: చౌదరిగూడలోని అక్షర స్కూల్‌లో బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

సీసీరోడ్డు పనులు ప్రారంభం

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఖాజఅహ్మద్‌పల్లిలో రూ.5లక్షలతో చేపట్టే సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్ శనివారం ప్రారంభించారు.

చౌడాపూర్: చాకల్‌పల్లి గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ శేఖర్, రాజునాయక్ సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, చంద్రశేఖర్, విజయ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఆర్టీఐ అమలు

(ఐదో పేజీ తరువాయి)

సుధీర్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌లతో కలిసి పాల్గొన్నారు.

తెల్ల రేషన్‌కార్డుల వారికి ఉచితం

ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సమాచారం కోసం రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా 1.50 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. ఆర్టీఐ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 17 వేలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తిగా పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు ఆయన చెప్పారు. వికారాబాద్ జిల్లాలో తక్కువగానే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరితగతిన పరిష్కారానికి కృషి చేసిన యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. తెల్ల రేషన్ కార్డుదారుడు ఉచితంగా సమాచారాన్ని పొందవచ్చని, ఇతరులు మాత్రం రూ.10 కోర్టు ఫీజు చెల్లించి సమాచారం పొందవచ్చన్నారు. కార్యాలయాల్లో ప్రజా సమాచార, అప్పిలేట్ అధికారుల వివరాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం -2005 ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లాలో ఆర్టీఐ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని ఆయన తెలిపారు.

వారధులుగా పనిచేయాలి

సమాచార హక్కు కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహసిన్ పర్వీన్, దేశాల భూపాల్, అయోధ్యరెడ్డి, వైష్ణవి మాట్లాడుతూ, ఆర్టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది వారధులుగా పనిచేయాలని కోరారు. దరఖాస్తుదారులకు పీఐవో తప్పుడు సమాచారం అందించినా, సమాచారం ఇవ్వడంలో ఆలస్యం చేసినా ఆర్టీఐ కమిషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చనేది గుర్తు చేశారు.సమాచారం హక్కు చట్టం అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందుండేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పీఐవోలు, ఏపీఐవోలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.


హాజరైన పీఐవోలు, ఏపీఐవోలు, అప్పిలేట్ అధికారులు

137 పెండింగ్ కేసులు పరిష్కారం..

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం అమలుపై పీఐవో, ఏపీఐవోలకు ఉన్న సందేహాలను కమిషన్ బృందం సభ్యులు నివృత్తి చేశారు. సమాచారం హక్కు చట్టానికి సంబంధించి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 137 ఆర్టీఐ అప్పీల్ కేసులను కమిషన్ సభ్యులు పరిశీలించి పరిష్కరించారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్ర ఆర్టీఐ ప్రధాన కమిషర్, ఆర్టీఐ కమిషనర్లు సాయుధ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మొక్కలు నాటారు.

PUBLIC NOTICE

The General Public is hereby informing that **SMT. HAJIRA BEGUM W/O DASTAGIR,** H.NO:- 4-15/1, CHANGOMUL, PUDUR MDL, VIKARABAD DIST My Client M/s SHRIRAM FINANCE LTD.Vikarabad Branch.Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging her Property.

PART- I DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot bearing No. 65, Sy. No. 301/1, 301/1అ,ఆ, 385/అ,ఇ, 386/అ,ఇ, 304/ఉ, & 304/ఊ, admeasuring 1200.00 Sq. Feets equivalent to 133.33 Sq Yards or 111.46 Sq. Meters, situated at Parigi village & Municipality, Parigi Mandal, Vikarabad District, and bounded by:
North: Plot No. 64. **South:** 20' Feet Road. East :20' Feet Road. **West:** Plot No. 66.My client if any person. / Institution if having objections, claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, Vikarabad. Dist - 501101,
PH: 9246362213; 9603019574.

ప్లాస్టిక్ నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

వికారాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నివారణ ప్రతీఒక్కరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు టి.సదానందారెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి బండబావి అటవీ ప్రాంతంలో స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి, యజ్ఞ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఉజ్వల్, బీజేపీ నాయకులు అమరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్, బస్వలింగం, రఘు, సుధాకర్, మల్లేశం, శ్రీనివాస్, ఐటీ ఉద్యోగులు శ్రీకాంత్‌రెడ్డి, హేమంత్, పద్మనాభం, దినేష్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


వికారాబాద్: బండబావి సమీపంలో అక్షర ఫౌండేషన్ బృందం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

మర్పల్లి: బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్, మండల అధ్యక్షుడు సుభాష్ విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్‌పై అవగాహన కల్పించారు.

తాండూరు: తాండూరు పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం స్వేచ్ఛతా హీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత తాండూరు రైల్వే బ్రిడ్జి కింద శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యాదగిరి, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.



టీఎల్‌ఎం మేళాలో ప్రథమ బహుమతి

పూడూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి టీఎల్‌ఎం మేళా సైన్స్ విభాగంలో పూడూరు మండలానికి చెందిన సైన్స్ ఉపాధ్యాయులు ఈశ్వర్‌రావు ప్రథమ బహుమతి అందుకున్నారు. అవర్ ఎన్విరాన్‌మెంట్ వీల్ బోర్డుకు గాను ఆయన ఈ బహుమతిని డీఈవో రేణుకాదేవి చేతుల మీదుగా అందుకున్నారు. ఎంఈవో సాయిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా చెన్‌గోముల్‌లోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం జరిపారు.

ఉపాధ్యాయుడికి ఆత్మీయ వీడ్కోలు

దోమ: కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మహేంద్రబహదూర్ పదోన్నతిపై పుట్టపహడ్ ఉన్నత పాఠశాలకు బదిలీ కావడంతో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం లాల్యానాయక్ సన్మానించారు.

టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా శంకర్ గౌడ్

తాండూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తాండూరు నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జనసేన అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీచేసిన శంకర్‌గౌడ్‌కు ఏపీప్రభుత్వం టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా, హైదరాబాద్ హిమయత్‌నగర్ టీటీడీ దేవస్థాన చైర్మన్‌గా నియమించింది. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ హర్షం వ్యక్తంచేశారు.


ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో శంకర్‌గౌడ్

సంక్షిప్తంగా..

అమరవీరుల త్యాగాలను తెలుసుకోవాలి

మేడ్చల్ టౌన్: రైతాంగ పోరాటాలు చేసిన అమర వీరుల త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నర్సిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు అవినాష్, భగత్ శ్యామ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

కొడంగల్: సిద్దనొంపు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం 104వ వారం సందర్భంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దౌల్తాబాద్: యాంకి గ్రామానికి చెందిన పకీరప్ప ఇటీవలే మృతి చెందగా 2002-2003 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి స్నేహితులు శనివారం బాధిత కుటుంబానికి రూ.55వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

కీసర: రాంపల్లి దాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం మాక్ డ్రిల్ నిర్వహించి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

యాలాల పీఎఫ్‌పీ చైర్మన్‌గా వెంకటయ్యగౌడ్

యాలాల: ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజింగ్ యాలాల మండల చైర్మన్‌గా దేవనూరు వెంకటయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటయ్యగౌడ్‌ను రైతులు, టీడీపీ నాయకులు శనివారం సన్మానించారు. గతంలో ఉన్న కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఆర్మీ జవాన్ సంస్మరణ సభ

దోమ: బడెంపల్లిలో గోకుల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన సీఆర్‌పీఎఫ్ ఏఎస్సై తిరుపతి సంస్మరణసభను శనివారం నిర్వహించారు.

'అనురాగ్'లో ఐఎస్‌ఎఈ-2025 యూత్ కాన్‌క్లేవ్

ఘట్‌కేసర్ రూరల్: వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శనివారం ఇండియన్ నేషనల్ ఆఫ్ ఇంజనీరింగ్ యూత్-2025 కాన్‌క్లేవ్ జాతీయస్థాయి కార్యక్రమం జరిగింది. ఐఎస్ఎఈ అధ్యక్షుడు జేడీ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, చాన్సలర్ యూబీ దేశాయ్ పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలకం

వికారాబాద్: విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలకమని వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక క్లబ్ ఫంక్షన్‌హాల్ వికాస్ కళాశాల ఫ్రెషర్స్‌డేను శనివారం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బొంరాస్‌పేట్: ఎర్రుమళ్లకు చెందిన లక్ష్మి, వెంకటయ్యలకు రూ.40వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా కాంగ్రెస్ నాయకులు శనివారం అందజేశారు.

పీహెచ్‌సీలో వైద్య శిబిరం

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 132మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి ఆమూల్య ప్రియదర్శిని తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

తాండూరు రూరల్: మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయురాలు పరమేశ్వరి శ్రీనివాస్ విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో టై, బెల్టులు అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు జీవన నైపుణ్య అంశాలను చూపించారు. హెచ్‌ఎం బబ్యానాయక్ పండరి, మౌలానా, షాయిదాబేగం పాల్గొన్నారు.

పశువైద్య ఏడీఏ కార్యాలయం సందర్శన

తాండూరు రూరల్: పశువైద్య ఏడీఏ కార్యాలయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి సందర్శించారు. కార్యాలయంలో గంటపాటు ఆయన కూర్చున్నప్పటికీ డాక్టర్లు ఎవరూ రాలేదు. దీంతో ఇన్‌చార్జి ఏడీఏ డాక్టర్ సేవా రైతులకు అందుబాటులో లేకపోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుడి తీరుపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

నాయకత్వ లక్షణాన్ని పెంపొందించాలి

తాండూరు: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు జవాబుదారీ తనం అలవర్చాలని పేరుమాళ్ల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ సాయిమేధ విద్యాలయ కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి అన్నారు.శివాజీ చౌక్‌లో సాయిమేధ విద్యాలయంలో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలు అప్పగింతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటశాల డైరెక్టర్లు మంజులరెడ్డి, కల్పన, ప్రిన్సిపాల్ సజిత, వైస్‌ప్రిన్సిపల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

అక్కంపల్లి గ్రామ ఓటర్‌గా మాజీ చైర్‌పర్సన్

తాండూరు: తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ యాలాల మండలం అక్కంపల్లి గ్రామ ఓటర్‌గా నమోదు చేసుకున్నారు. జడ్పీటీసీ స్థానం జనరల్ మహిళగా రిజర్వేషన్ జరిగితే అక్కడి నుంచి పోటీ చేయాలని నిర్ణయంతోని అక్కడ ఓటర్‌గా నమోదు చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తిరిగి తాండూరు మున్సిపాలిటీలో పోటీ చేసేందుకు ఆమె ఆసక్తిచూపడం లేదు.

బీఈడీలో ఇద్దరికి ఫీజులో మినహాయింపు

పరిగి: పరిగిలోని ఒగా అండ్ ఈఎస్ బీఈడీ కళాశాలలో శనివారం 2025-26 విద్యా సంవత్సరం యాజమాన్యం కోటా కింద దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం లక్కీడిప్ నిర్వహించి ఇద్దరు విజేతలను ఎంపిక చేశారు.



క్రైం కార్నర్

ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు

● ఇద్దరికి తీవ్రగాయాలు ● పరిస్థితి విషమం

వికారాబాద్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వికారాబాద్‌కు చెందిన న్యాయవాది జంగయ్య సంగారెడ్డికి ఓ పనినిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్నాడు. అదే సమయంలో కొంపల్లికి చెందిన సుభాష్ వికారాబాద్‌లో పని ముగించుకుని ఇంటికి వెళ్తున్నాడు. కొత్తగడి సమీపంలో వీరి బైకులు ఎదురెదురుగా వేగంగా ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జంగయ్యను పట్టణంలోని ఈషా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అదేవిధంగా సుభాష్ పరిస్థితి కూడా సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్ ఉస్మానియాకు రెఫర్ చేశారు. ఈమేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

200 గ్రాముల గంజాయి పట్టివేత

శామీర్‌పేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. మజీద్‌పూర్ సమీపంలోని ఎస్ఆర్ పెట్రోల్ పంపు ఎదుట ఇద్దరు గంజాయి విక్రయిస్తున్నట్లు శామీర్‌పేట పోలీసులకు శుక్రవారం రాత్రి సమాచారం అందింది. పోలీసులు పకడ్బందీగా విచారణ జరపగా మేడ్చల్‌కు చెందిన మర్రి సంజీవ, సయ్యద్‌షా ఖాద్రి అనే ఇద్దరు గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 200గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను శనివారం రిమాండ్ చేసినట్లు సీఐ శ్రీనాథ్ తెలిపారు.

గోపన్‌పల్లిలో 130గ్రాములు..

తాండూరు రూరల్: గోపన్‌పల్లిలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు సమాచారం అందగా ఎస్ఐ రాథోడ్ వినోద్‌కుమార్ తనసిబ్బందితో వెళ్లి తనిఖీలు చేపట్టారు. బిహార్‌కు చెందిన ఎండీ ముస్తాకిన్ అనే వ్యక్తి వద్ద 130గ్రాముల గంజాయిని గుర్తించి అతడిపై కేసు నమోదు చేశారు. రిమాండ్ తరలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ధారూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆశాపుర ఫ్యాక్టరీ సమీపంలో బైక్‌ను సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. రుక్మాపూర్ గ్రామానికి చెందిన భానుప్రసాద్ హైదరాబాద్‌లో పనిచేస్తున్నాడు. పెద్దల అమావాస్య పండగకు స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా సిమెంట్ ట్యాంకర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో భానుప్రసాద్ కాళ్లు విరిగి, శరీరమంతా తీవ్రగాయాలయ్యాయి. అతడిని పోలీసులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘట్‌కేసర్‌లో చోరీ

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): శివారెడ్డిగూడలో రోడ్డుపక్కన గల ఫ్రెండ్స్ కార్ కేర్, మహింద్ర, టైల్స్ దుకాణాల్లో ఓ దుండగుడు చోరీకి యత్నించాడు. దుకాణాల వెనుక భాగంలో కన్నంవేసి లోపలికి వెళ్లి పూజా సామగ్రితో పాటు కార్లకు సంబంధించిన వస్తువులను ఎత్తుకెళ్లాడు. మాస్కులు ధరించి చోరీకి పాల్పడిన దృశ్యాలు సీసీ ఫుటేజీల్లో నమోదైంది. ఫ్రెండ్స్ కారు కేర్ దుకాణంలో రూ.3వేల విలువ చేసే సామగ్రి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

యాలాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. సంగెంఖుర్దు వాగులో శనివారం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు రెండు ట్రాక్టర్లను గుర్తించినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లను సీజ్‌చేసినట్లు తెలిపారు. అదేవిధంగా దేవనూరు నుంచి ఇసుక డంప్‌చేసి వస్తున్న ట్రాక్టర్‌కు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో యజమాని నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మోదీ సారథ్యంలో దేశ అభివృద్ధి: ఈటల

శామీర్‌పేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొర్వి కృష్ణ ఆధ్వర్యంలో అలియాబాద్‌లో పార్టీ చేపడుతున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా శనివారం రక్తదాన శిబిరాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డిలతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్‌యాదవ్, బొట్టు గిరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

శామీర్‌పేట/తాండూరు రూరల్/దోమ/యాలాల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని దండోరా జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై అశోక్ ధ్వజమెత్తారు. వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్‌లను పెంచాలని డిమాండ్ దండోరా ఆధ్వర్యంలో శనివారం వారితో కలసి తూంకుంట మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున మహాధర్నాను నిర్వహించారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా తాండూరు ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహులు మాదిగ, బలరాం, రవికుమార్, నరేష్, చందు, దోమలో బొంపల్లి పంచాయతీ కార్యదర్శి మీనాకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. యాలాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలిగేరి నర్సింహులు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.